www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 12 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08





# పచ్చదనం పరిఢవిల్లాలి

## ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, అక్షిత న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాట డంతో పాటు వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం ..మిగతా 2లో



# సొరంగం పూర్తి నా జీవిత లక్ష్యం

## గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యం

## నల్గొండ జిల్లాలోని ప్రతి గ్రామానికి డబుల్ రోడ్డు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** తెలంగాణలోని అన్ని రహదారులను అభివృద్ధి చేస్తామని, నల్గొండ జిల్లాలో ప్రతి గ్రామానికి డబుల్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ..మిగతా 2లో

# ఫ్యాక్టరీ పనులు వేగవంతం

## కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించిన మంత్రి తుమ్మల

## మంత్రి వెంట సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

## నవంబర్‌లో సీయం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూర్ మండల పరిధిలోని కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదివారం రోజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు ఆయిల్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల , ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆయిల్ ఫెడ్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలకసూచనలు చేశారు. వచ్చే నెలలో(నవంబర్) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవశీ చేయాలనే ఆలోచనతో ఉన్నామని, అందుకు అనుగుణంగా పనులు వేగవంతం ..మిగతా 2లో

# ఆధ్యాత్మిక పరవళ్ళు



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కుటుంబ సమేతంగా ఆదివారం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ..మిగతా 2లో

# యువతకు చదువే బలమైన ఆయుధం



## బాలికల విద్యకు తల్లిదండ్రులు ప్రాధాన్యమివ్వాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్/ఇచ్చోడ అక్షిత న్యూస్ :** మారుమూల గిరిజన గ్రామాల యువతకు చదువే బలమైన ఆయు ధమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బాలికల విద్యకు మాతృమూర్తులు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి న అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.సిరికొండ మండలం కోసుపటేల్ గూడ గ్రామంలో ఇంద్రవెల్లి అమరవీరుడు ..మిగతా 2లో

## పచ్చదనం పరిఢవిల్లాలి



**మొదటి పేజీ తరువాయి...**

పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణాన్ని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక పరవళ్ళు

**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కుటుంబ సమేతంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు చేపట్టి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆలయ పరిపాలన విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

భద్రకాళి ఆలయంలో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతున్నాయని వారు పేర్కొన్నారు.

## ఫ్యాక్టరీ పనులు వేగవంతం

**మొదటి పేజీ తరువాయి...**

చేసి ఈ నెల చివరకల్లా ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి





**భద్రాచలం అక్షిత న్యూస్:** సోమవారం నాడు భద్రాచలం ఐ టి డి ఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం నాడు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజనులు మరియు ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని వారు తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరాలలో తప్పకుండా హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

# సొరంగం పూర్తి నా జీవిత లక్ష్యం





**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. జూన్ 2028 నాటికి శ్రీశైలం సొరంగ మార్గం పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లాలో 74 కోట్లతో అంచనా వ్యయంతో నిర్మించనున్న రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రి కనగల్ మండలం తేలకంటిగూడెం వద్ద 41 కోట్ల రూపాయలతో తెలకంటిగూడెం నుండి తౌరగల్లు, జంగమాయి గూడెం మీదుగా ముషంపల్లి గ్రామం వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ మరియు పటిష్టపరిచే పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 33 కోట్ల రూపాయలతో నల్గొండ-నిడమనూరు రోడ్డు నుండి చెట్ల చెన్నారం, చిన్నమాదారం మరియు తంగెళ్లవారిగూడెం మీదుగా ముషంపల్లి గ్రామం వరకు చేపట్టే రోడ్డు విస్తరణ , పటిష్టపరిచే పనులకు శేరి లింగోటం వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో 1600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.900 కోట్లతో నల్గొండ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, రహదారుల అభివృద్ధితో పరిశ్రమలు, రైస్ మిల్లులు, ఏర్పాటవుతాయని, రవాణా సౌకర్యాలు మెరుగై, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. భూముల విలువ కూడా పెరుగుతాయన్నారు. జిల్లాలోని ప్రతి గూడెం, గ్రామానికి డబుల్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని , ఇందులో భాగంగా తేలకంటిగూడెంకు ఇదివరకే 107 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, గ్రామంలో మిగిలిపోయిన అర్హులైన కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇళ్ల మంజూరులో ఎల్-1 ఎల్-3, లో సాంకేతిక సమస్యలున్నా అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఇళ్ల పట్టాలు లేని వడ్డెర కులస్తులకు పట్టాలు అందించామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం , స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చిలకపచ్చ రంగు చీరలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి కరువు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాగునీటిని వృథా చేయకుండా కాపాడుకోవాలని, పంటలను రక్షించుకునేందుకు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని రైతులతో కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ, పరిసర గ్రామాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చెరువులను నింపేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. శ్రీశైలం సొరంగ మార్గం పూర్తయితే రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించవచ్చని చెప్పారు. సొరంగ మార్గం పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించాలన్నదే తన సంకల్పమన్నారు. రైతులు సంతోషంగా ఉండాలని, పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడాలన్నదే తన ఆకాంక్ష అని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడారు. ఆర్ అండ్ బి ఎస్ ఈ. మోహన్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి , కనగల్ తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , సర్పంచులు , ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు,తదితరులు ఉన్నారు.

# యువతకు చదువే బలమైన ఆయుధం



**మొదటి పేజీ తరువాయి...**

పెందూర్ మచ్చు కుటుంబ సభ్యులైన దుర్గాబాయి-- ఆనంద్ రావు దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్య క్రమానికి ఆదివారం కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని అన్నారు. బాలబాలికలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని స్పష్టం చేశారు. బాలికలను చిన్న వయసులోనే చదువుకు దూరం చేయడం, బాల్యవివాహాలు చేయడం సరికాదని, వారి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. దసరా సెలవుల అనంతరం విద్యార్థులు తప్ప నిసరిగా పాఠశాలలు, గురుకులాలకు హాజరు కావా లని, సెలవు రోజుల్లో సమయాన్ని వృథా చేయకుండా హోంవర్క్, ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించినప్పుడే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందు తాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు. అంతకు ముందు గ్రామంలో కల్వర్టు, ఇతర మరమ్మత్తుల పను లకు భూమిపూజ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. కోసుపటేల్ గూడలో గతంలో ఎల్-3గా ఉన్న లబ్దిదారుల జాబితాను ఎల్-1కు మార్పు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలు, వీవోలు, అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన నూతన భవనాల నిర్మాణాలతో పాటు పెండింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్ల తవ్వకాలపై ఆధారపడకుండా మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా బోర్ల వద్ద రీచార్జ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, పెర్కొలేషన్ ట్యాంకులు ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించుకో వాలని వివరించారు. నీటి వనరులను కాపాడుకోవ డం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించవచ్చ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శివరామ్, తహశీల్దార్ అరవింద్ కుమార్, ఎంపీడీవో రఘువీర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ డీఈ రమేష్, సర్పంచ్ గణపతి, నాయకులు ఆడే గజేందర్, స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష నేతల నిరసనకు అనుమతి నిరాకరించడం సరికాదు

**నిరసన హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం**

**ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి**




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వామపక్ష నేతలు చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడాన్ని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి తీవ్రంగా ఖండించారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తే వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.

దేశ రాజధానిలో నిరసన కార్యక్రమాలకు అనుమతులు నిరాకరించడం, పోలీసు బలగాలతో ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు విఘాతం కలిగిస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ముఖ్యమైన ప్రజాస్వామ్య మార్గాలని, వాటిని అడ్డుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

**ఓటర్ల జాబితాల సవరణపై ఆందోళనలు**

భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో అనేక సందేహాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఓటర్ల జాబితాల నుంచి అర్హులైన వారి పేర్లు తొలగిపోకుండా ఎన్నికల సంఘం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఆ హక్కు అందేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, పేర్ల తొలగింపుపై వచ్చే అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించాలని కోరారు.

**ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా ముందుకు రావాలి**

ఈ ప్రక్రియలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ నిరంతరం కృషి చేస్తుందని అంబటి జోజి రెడ్డి స్పష్టం చేశారు.

# రౌడీ షీట్స్ తొలగించి మా కుటుంబ గౌరవం కాపాడండి

**పిల్లల పెళ్లిళ్లు చేయలేకపోతున్నాము, అవమానాలు భయించలేకపోతున్నాము**

**వరంగల్ పోలీసు కమిషనర్ కి బాధితుల విజ్ఞప్తి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** గతంలో రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు రౌడీ షీట్స్ ఓపెన్ చేసిన వారిని తొలగించాలి.వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మిల్స్ కాలని ఇంతేజార్ గంజ్ మట్టేవాడ పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో రాజకీయ నాయకులు ఒత్తిడి మీద కొంతమంది అమాయకుల మీద తప్పుడు కేసులు నమోదు చేసి వారిని పోలీస్ స్టేషన్లో కొట్టి వారి మీద రౌడీషీట్ ఓపెన్ చేయడం జరిగిందనీ అప్పటి నుండి ఇప్పటి వరకు పోలీసులు ఎప్పుడు పిలిచినా పోలీస్ స్టేషన్ హాజరువుతున్నారు 2015 నుండి ఇప్పటి వరకు మంచి నడవడిక కలుగుతూ భార్యా పిల్లలను పోషించుకుంటు సమాజంలో మంచి పేరు తెచ్చుకుట్టున వారిని వరంగల్ పోలీస్ కమిషన్ ఎన్. శ్వేత ఐపీఎస్ విచారణ జరిపించి వారి మీద ఉన్నట్టువంటి రౌడీ షీట్స్ తొలగించాలని వారు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు ఎప్పుడో తెలిసితెలియక రాజకీయ నాయకులప్రోద్బలం తో చేసిన తప్పుల వల్ల తమ జీవితాలు నష్టపోయామనీ తమకు ఆడపిల్లల ఉన్నారనీ వారు పెళ్ళిల్లకు ఏదిగిఉన్నారనీ వారి పెళ్లిళ్లు గౌరవంగా చేసి అత్తారింటికి పంపేందుకు ఈ రకమైన పోలీస్ స్టేషన్ వేధింపులు ఆటంకంగా మారుతున్నాయని వరంగల్ సిపి మానవత్వం తో ఆలోచించి గతం లో ఎస్పీ గా పనిచేసిన ఏబీ.వెంకటేశ్వర రావు నిజాలు పరిశీలించి తొలగించిన విధంగా ఇపుడు కూడా గౌరవంగా బ్రతుకుతున్న వారిని రౌడీ షీట్ తొలగించాలని వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పెంట్లవెల్లి మండల అధ్యక్షులుగా అవుట ఎర్ర శ్రీనివాస్ నియామకం

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పెంట్లవెల్లి మండల అధ్యక్షులుగా అవుట ఎర్ర శ్రీనివాస్ నియామకం,పార్టీ నియమించిన శుభ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ఆత్మీయులు శ్రీ రామన్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..

ఈ సందర్భంగా వారు నన్ను సన్మానించి నాకు పలు అమూల్యమైన సలహాలు,సూచనలు అందించడంతో పాటు,భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి పూర్తి మద్దతుగా నిలుస్తానని భరోసానిచ్చారు..

దళిత వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను,ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు..

నా నియామకానికి అండగా నిలుస్తూ,నాకు అభినందనలు తెలిపిన రామన్ గౌడ్ అన్న కి మరియు నా మిత్రులకు మాజీ వార్డ్ మెంబర్ బత్తిని బాలరాజ్, నరేష్, , రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మూలే రామకృష్ణ, ధూపం నాగరాజు, నాగటి మోహన్, పాలెం కేశవులు, మైనార్టీ యువ నాయకులు ఎండి లాల్ హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను..



# కనకదుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కొండా సురేఖ ప్రత్యేక పూజలు

**జ్యోతి ప్రజ్వలనతో శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఓరుగల్లు నగరంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన కొండా సురేఖ, జ్యోతి ప్రజ్వలన చేసి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కానాయపల్లి అంబేద్కర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్‌కు రావుల ఆర్థికసాయం

**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో దసరా పండగను పురస్కరించుకొని ఈ నెల 17, 18, 19, 20 వ తేదీలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్లమెంట్ సభ్యులు, బిఆరెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డిని క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్థికసాయం కావాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించి 15 వేలు ఇస్తానని చెప్పారు. ఆదివారం అట్టి డబ్బులను గ్రామ సర్పంచ్ భర్త సాయిలు, బిఆరెస్ నాయకుల ద్వారా క్రికెట్ నిర్వాహకులు గణేష్, సంతోష్, దానెల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు కొత్త వెంకటయ్య, పెద్ద కుర్మయ్య, ఇస్మాయిల్, మీడియా ప్రతినిధులు శంకర్ గౌడ్, ధనుష్, విజయ్, చందు, నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఝాన్సీకి ఎంబిబిఎస్‌లో సీటు రావడం పట్ల హర్షం

## సీటు సాధించుకున్నందుకు 10 వేల ఆర్థిక సహాయం

### తిరుపతి వాసి నందకుమార్ రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పుణ్యక్షేత్రమైన తిరుపతి వాసి నందకుమార్ రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ ,అచ్చంపేట ప్రాంతానికి చెందిన మల్లయ్య సువర్ణల కూతురు ఝాన్సీ కి ఎంబిబిఎస్ లో సీటు రావడం హర్షం వ్యక్తం చేస్తూ అమ్మాయి నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంబీబీఎస్ సీట్లు సంపాదించడం చాలా అదృష్టం అమ్మాయికి నాకు తోచిన అంతగా సహాయం చేయాలని తిరుపతి నుండి ఉదయం అచ్చంపేట పట్టణానికి చేరుకొని అమ్మాయిని కలిసి వారి తండ్రి ఫోన్ పే నెంబర్ కు 10000 రూపాయలు అకౌంట్ లో వేయడం జరిగినది. మంచిగా చదువుకో మంచి డాక్టరు కావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్న చెప్పడం జరిగినది.ఎప్పుడైనా సరే ఫోన్ చేయండి నా వంతుగా సాయం చేస్తాను అని చెప్పి వెళ్లడం జరిగినది. మీరు మంచిగా డాక్టర్ అయ్యి నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి మీ వంతుగా డాక్టర్ గా సహాయం చేయాలని సూచన ఇస్తూ తిరుగు ప్రయాణం తిరుపతికి వెళ్లడం జరిగినది.

# బీజేపీ లేబర్ సెల్ రామన్నపేట మండల కన్వీనర్‌గా కూనూరు సుధాకర్ గౌడ్

### కో-కన్వీనర్‌గా కాండూరి నరేష్ నియామకం




**రామన్నపేట, అక్షిత ప్రతినిధి :** బీజేపీ లేబర్ సెల్ (కార్మిక విభాగం) రామన్నపేట మండల కన్వీనర్‌గా పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కూనూరు సుధాకర్ గౌడ్, కో–కన్వీనర్‌గా దుబ్బాక గ్రామానికి చెందిన కాండూరి నరేష్ నియమితులయ్యారు. ఆదివారం రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ ఆదేశాల మేరకు నల్లగొండలో జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు, కో–కన్వీనర్ అనుమోజు రామాచారి వీరికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు, కో–కన్వీనర్ అనుమోజు రామాచారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# బేతవోలులో గ్యాస్ సిలిండర్ పేలి తల్లి, కుమారుడికి తీవ్ర గాయాలు

### మెరుగైన వైద్యం కోసం సూర్యాపేటకు తరలింపు



**చిలుకూరు అక్టోబర్ 11(అక్షిత న్యూస్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో తల్లి, కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో ఇంట్లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.సిలిండర్ పేలిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. అనంతరం గాయపడిన గుంజ శివ (25), ఆయన తల్లి గుంజ వెంకమ్మ (46)లను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్యం కోసం కోదాడ నుంచి సూర్యాపేటకు తరలించినట్లు తెలిసింది. ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ లక్ష్యం

### ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్, సిజెపి ఆందోళనలు సరికాదు

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తూ విషప్రచారం చేస్తున్నాయని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యమనిబిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ , సిజెపి ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం భారత ఎన్నికల సంఘం బిజెపి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితాను పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనంతో నకిలీ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే 'ఎస్ ఐ ఆర్' ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్ పై అనవసర రాద్ధాంతం చేయడమే లక్ష్యంగా వ్యవహారాలు చేస్తున్న కాంగ్రెస్ , సిజెపి వైఖరి పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ ఓట్లు , మరణించిన వారి ఓట్లు తొలగించవద్ద అని ఆయన ప్రశ్నించారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇదేమి ప్రథమం కాదని , భారత ఎన్నికల సంఘం గతంలో 1952, 1957, 1961, 1965--66, 1983--84, 1987--89, 1992--95 2002--2004 లలో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్వహించిందని గుర్తు చేశారు.సుదీర్ఘ విరామం తర్వాత 2025 మరియు 2026 లలో దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ సర్ " సర్వేను చేపట్టిందన్నారు.. అయితేప్రతిపక్ష పార్టీలు ఓటర్లలో గందరగోళం సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. బిజెపి ఓట్ చోరీ చేస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఓట్ చోరీ తోనే గెలిచి 50 ఏళ్లు దేశాన్ని పాలించిందా. అనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలని ఏకైక ఎజెండాతో కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై , చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, సిజేపీలు ఈ విషయంలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను, వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, ఓదెలు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ మధుకర్ రెడ్డి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**చౌటుప్పల్/అక్షిత న్యూస్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం నుండి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దుర్గామాత బాల త్రిపుర సుందరి అవతారంలో పూజలు అందుకున్నారు. మొదటి రోజు పూజా కార్యక్రమానికి చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు,19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ అనిత లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ పెద్ది కిషోర్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పిఎసి చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, పాక చిరంజీవి,కొసనం రాకేష్ రెడ్డి, ధర్మకర్తలు వర్కాల రవి వెన్నెల గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ శంకర్ నాయక్, బొంగు జంగయ్య గౌడ్, సుర్వి నరసింహా గౌడ్, ఉప్పల కుసుమ కృష్ణ దంపతులు, చింతల కరుణ తిరుమల్ రెడ్డి దంపతులు, కొశనం అనురాధ రామిరెడ్డి దంపతులు,దాచేపల్లి లక్ష్మీ ప్రకాష్ దంపతులు, ప్రముఖ పాత్రికేయులు సామిడి రాఘవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, గుర్రం వెంకటేశం,ఉడుగురమేష్ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, కంచరకుంట్ల శశిధర్ రెడ్డి, బాల్యం వెంకటాచలం, బొబ్బిళ్ళ శ్రీరాములు, బొబ్బిళ్ళ రాజేందర్, రావుల స్వామి, ఉడుగు మల్లేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ , బుడిగే బాలకృష్ణ గౌడ్ , చెరుకు లింగస్వామి గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ , చింతకింది గణేష్ గౌడ్ ,వీసంచంద్రారెడ్డి, కర్నాటి శ్యామ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, సుర్వి మహేష్ గౌడ్ , వర్కాల రాము గౌడ్ వర్కల కుమార్ గౌడ్ ,బొబ్బిళ్ళ సామ్రాట్, పెద్దగోని రమేష్ గౌడ్, మార సంగమేశ్వర్, మామిడి శివ గౌడ్, యాట సంతోష్, నల్ల బాలరాజు యాదవ్ లు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

### ఆపదలో ఉంటే 1098, 112 నంబర్లకు డయల్ చేయాలి

### అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో స్వయంకృషి నిర్వాహకులు ప్రభాకర్




**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** సృష్టికి మూలమైన ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, వారికి బంగారు భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని స్వయంకృషి సంస్థ కార్యాలయంలో బాలికలకు హక్కులు, చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలకు తప్పనిసరిగా సెకండరీ విద్యను అందించి, వారు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత సమాజంలోనూ ఆడపిల్లలు వివక్షను ఎదుర్కోవడంతో పాటు, పలుచోట్ల లైంగిక వేధింపులకు గురికావడం శోచనీయమన్నారు. ఆడపిల్లలు మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకుని, సమస్యలను ధైర్యంగా ఎదిరించే స్థాయికి ఎదగాలని సూచించారు.

**ఆపదలో ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలి..**

బాలల చట్టాలపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆడపిల్లలకు ఎప్పుడైనా, ఎక్కడైనా ఆపద లేదా వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ '1098' లేదా పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ '112' కు డయల్ చేసి రక్షణ పొందాలని సూచించారు. ఈ సమాచారం ప్రతి ఒక్కరికీ చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలికలు గిరగాని నివ్య, కృష్ణ, విశ్రుత, ధృవ, శన్విత తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# ఓటరు సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల దుష్ప్రచారం

**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి**

**నగర డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు**




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** దేశంలో 95 కోట్ల ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ ( ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తయ్యింది అని ప్రతిపక్షాలు ఎస్ఐఆర్‌పై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళం లోకి నెట్టేస్తున్నారని బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో

82 కోట్ల మంది ఓటర్లు కొత్తగా వచ్చిన ఓటర్ల జాబితాలో అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకొని ఎన్‌రోల్మెంట్ కావడం జరిగిందన్నారు. ఇందులో 88 శాతం వరకు పాత ఓటర్ల జాబితాలో ఉన్నవారే ఎన్‌రోల్మెంట్ పూర్తి చేసుకొని కొత్త ఓటర్ల జాబితాలోకి రావడం జరిగిందని తెలిపారు. 13 కోట్ల మంది ఓటర్లు వివిధ దశల్లో విచారణలో ఉన్నారని అన్నారు. 2 కోట్ల 89 లక్షల మంది ఓటర్లు మరణించిన ఉన్నారని. ఇందులో వీరు ఉండే అవకాశం లేదన్నారు. దాదాపు 1 కోటి 1 లక్ష మంది ఫేక్ ఓటర్లు ఒక్కొక్కరు రెండు నుండి మూడు చోట్ల ఉన్నారని తెలిపారు. ఇలాంటి ఓటర్లు ఇప్పటి వరకు వివిధ దశల్లో విచారణకు కూడ హాజరు కాకపోవడం, బిఎల్ఓ లకు సరైన ధ్రువపత్రాలు ఇవ్వక పోవడం వల్ల అలాంటి ఓటర్లను షిఫ్టెడ్, ఆబ్సెంట్, డెత్ కెటగిరీ జాబితో రావడం దరిగిందని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ ఎస్ ఐ ఆర్ కు సంబంధించి బీఎల్ఏ లను నియమించుకొని ఎస్ఐఆర్ పరిశీలన చేసినట్లు తెలిపారు. ఇంత పకడ్బందీగా ప్రక్రియ జరిగినా చాలా ఓటర్లు గైర్హాజరై, వేరే ప్రాంతాలకు వెళ్తే వీరి ఓట్లు ఎక్కడున్నాయని పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫాం 6 ప్రక్రియ నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అని తెలిపారు. ప్రతి సంవత్సరం ఓటర్ జాబితాలో 4 సార్లు కొత్త ఓటర్లను ఎంట్రీ చేయడం... ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ దరఖాస్తు చేస్తే బిఎల్ఓలు , రెవెన్యూ అధికారులు విచారణ జరిపి ఏఆర్ ఓ సమక్షంలో ఓటర్ జాబితాలో పొందుపరచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరినీ ఓటర్ జాబితాలో రాకుండ ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. ఫారం 7 ద్వారా ఓటర్లను తొలగించారని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. అది అవాస్తవం అన్నారు. ఫాం 7 అనేది ఓటర్ జాబితాలో ఉన్న వ్యక్తులను ఎవరైన ఆబ్జెక్షన్ చేస్తే... సంబంధిత ఓటర్ ను పరిశీలన చేసి సరైందా కాదా తెలువడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు దేశం మొత్తం లో 95 కోట్ల ఓటర్లలో కేవలం 25 లక్షల ఓటర్లు మాత్రమే తొలగించబడ్డారని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా మొత్తం చూస్తే కేవలం 8 వేలు మాత్రమే తొలగించబడ్డాయని తెలిపారు. ప్రతి పక్షాలు ఇన్ని అవాస్తవాలు ప్రజలకు ప్రచారం చేస్తూ. లేని పోని దుష్ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించడం చాలా దుర్మార్గం అన్నారు. ఎలాంటి కారణం లేకుండానే ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్రాలు చేయడం శోచనీయం అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాధరణను ఓర్వలేక ప్రతి పక్షాలు ఎస్ఐఆర్ సాకుతో ప్రభుత్వం పై కుట్రలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం లో భాగమేనని మండి పడ్డారు. బీజేపి, ఎన్డీయే పక్షాలకు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఈ ప్రక్రియపై ప్రజలను గందరగోళ పరిచే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా 9 లక్షల బూతులలో అన్ని రాష్ట్రాల్లో ప్రక్రియ జరిగితే...ఓట్లు తొలగించడం ఎవరికి అవసరం అన్నారు. ఎవరు ఎవరికి ఓటు వేస్తారని ఎలా గుర్తిస్తారని,ఓట్లు తొలగించే అధికారం రాజకీయ పార్టీలకు లేదని తేల్చిచెప్పారు గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అలాంటి ఓట్లు తొలగించే ప్రయత్నం చేసిందో తెలియదని అనుమానం వ్యక్తం చేశారు. ప్రతి పక్షాలు చేస్తున్న కుట్రను ఖండించాలని మండి పడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం లేని బొద్దింకలు, కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులని విమర్శించారు. 2014 ఎన్నికల నుండి మోడి గెలుస్తూ వస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఎలా గెలిచారు. అని ప్రశ్నించారు. ఓట్లు చోరీ చేసి గెలావలనుకుంటే 303 వచ్చిన సీట్లు బిజేపి కి 240 సీట్ల గ్రాఫ్ ఎలా పడిపోయిందని ప్రశ్నించారు. ఇవన్ని ప్రతి పక్షాలు చేస్తున్న కట్టు కథలని ధ్వజమెత్తారు. జిల్లాల్లో ప్రతి పక్ష పార్టీల నాయకులు ఎందుకు ఆంధోళనలు చేస్తున్నారని ఎం అవసరం వచ్చిందని మండి పడ్డారు. మీ పార్టీల దగ్గర లిస్టు ఉంటే మా ఓటు ఎటుపోయిందని¯ అడిగిన వారు ఉంటే మీరు సబ్ మిట్ చేయాలని ఎద్దేవ చేశారు. జిల్లా కలెక్టర్ కు, అధికార యంత్రాంగం సబ్ మిట్ చెయ్యాలన్నారు. ఇలాంటి దిగజారుడు కార్యక్రమాలు చేస్తే. బంగ్లాదేశ్, పాకిస్థాన్, లాగా చేయాలని కుట్రలు చేస్తే ఊరుకునే ప్రస్తక్తి లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు తోట అనిల్, మాసం గణేష్, కొంపెల్లి రామన్, సోమిడి వేణు ప్రసాద్, పొన్నం మొండయ్య గౌడ్, కర్రే అనిల్, కోఆప్షన్ సభ్యులు సర్దార్ బల్బీర్ సింగ్, నాయకులు పండుగ నాగరాజు, వెంకట్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**పెంజర్ల గ్రామం నుండి కాంగ్రెస్,బీజేపీకి ఝలక్**

**మాజీ సర్పంచ్ వన్నం బాలరాజ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గులాబీ పార్టీలో చేరుతున్న నాయకులు**

**గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,వన్నం రవితో పాటు 54 మంది చేరిక**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్,బీజేపీ విధానాలు నచ్చక ఆ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజ్,బ్యాగరి రాజు,కుమ్మరి పోచయ్య,వన్నం బీరయ్య,మల్లేష్, దస్తగిరి ఆధ్వర్యంలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,వన్నం రవితో పాటు 54 మందికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీకి కార్యకర్తల బలమని, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ పార్టీలోకి రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు. పార్టీలో చేరిన వారి పేర్లు పాముల రమేష్,పాముల శేఖర్,పాముల మధవులు,పాముల మహేష్,పాముల కృష్ణ,పాముల మురళి,పాముల కృష్ణ,పాముల శివ,కందినవనం నవీన్ కుమార్, కందివనం సత్తయ్య,పి చంద్రయ్య,పి శ్రీధర్,పి సత్యనారాయణ, పాముల శ్రవణ్,పాముల రాజు, పాముల శివ,పాముల గోపాల్, పాముల భాస్కర్, పాముల వీరేష్,మోకర్ల శివ,మోకర్ల బాలరాజు,మోకర్ల రాకేష్, రాయికల్ శంకర్,పాముల రవి, కందివనం శివశంకర్,కందివనం నందు,వన్నం రవి,వన్నం బాలరాజ్,వన్నం వీరేందర్, వన్నం మహేష్,వన్నం విష్ణు, వన్నం మహేందర్,వన్నం నాగార్జున,వన్నం శ్రీధర్,దేవరి వినయ్,దేవరి అజయ్,వి మహేష్,కోట నవీన్,కోట ప్రవీణ్,కోట శ్రీకాంత్,కోట నవీన్,కోట చింటూ,గడ్డమీది మల్లేష్,వన్నం శ్రీను,వన్నం కుమార్,అశోక్,బ్యాగర్ జశ్వంత్,తెలుగు పవన్, కావాలి సందీప్,పలుగుట్ట అక్షిత,విజయ్ కుమార్,కావాలి నారాయణ,ఎండీ పాషా, తదితరులు గులాబీ కండువా కప్పుకున్నారు.

# భవాని మాత అనుగ్రహంతో ప్రజలందరికి మంచి జరగాలి

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**ఎల్లికట్ట భవానీ మాత ఆలయంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు**



**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:** దేవి నవరాత్రి ఉత్సవాల సంద ర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండ లం ఎల్లికట్ట గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ శ్రీ అంబా భవానీ మాత ఆలయాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో వెలిసిన దేవికి ఆయన ప్రత్యేక అభిషేకం, పూజలు,అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,చారిత్రక మరియు ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన ఎల్లికట్ట భవానీ మాత క్షేత్రాన్ని దేవి నవరాత్రుల వేళ దర్శించుకోవడం ఎంతో సంతోషకరమని,ఆ జగన్మాత భవానీ దేవి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ అంతా మంచి జరగాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి పోటెత్తుతున్న భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన అభినందించారు.

# అరికాల భరత్ దశదినకర్మ కార్యాక్రమం

**సంతాపం తెలిపిన తెలంగాణ ఉద్యమ నాయకులు**



**కాశిబుగ్గ, అక్షిత న్యూస్ :** వరంగల్,కాశిబుగ్గలోని 20వ డివిజన్ భారతీయ జనత పార్టీ,సీనియర్ నాయకులు, అరికాల రవి ,తమ్ముడు అరికాల భరత్ అనారోగ్యంతో అకాల మరణం చెందడం జరిగింది. నేడు దశదినకర్మ, కార్యాక్రమం లో పాల్గొని, సంతాపం తెలియజేసిన,తెలంగాణ ఉద్యమ నాయకులు,కొడారి రవి, రాంపెల్లి శ్రీనివాసాచారి, బుచ్చిబాబు, అరికాల రవి-మాధవి, భారతీ, రత్నశ్రీ, సుమన్, రుద్రాన్స్ తదితరులు పాల్గొని సంతాపం తెలియజేయడం జరిగింది.

# దుర్గామాతకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు



**గంగాధర అక్షిత న్యూస్:** గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో ఆదివారం గ్రామస్తులు నిర్వహించిన దుర్గామాత ఆగమన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నగేష్, స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఆడపడుచులకు బతుకమ్మ కానుకలు



**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మియాపూర్ డివిజన్ లోని ఆర్వీ అవనీంద్ర మరియు అరబిందో కాలనీలలో బి ఆర్ ఎస్ నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఆడపడుచులకు బతుకమ్మ కానుకలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకు ప్రత్యేకంగా బతుకమ్మ కానుక అందజేయడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఆడపడుచుల ను ఆప్యాయంగా గౌరవిస్తూ కానుకలు అందించడంతో కాలనీలలోని మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ బతుకమ్మ పండుగను మరింత ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళలు మరియు ఎ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ, ప్రతి కాలనీలోనూ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తూ, ఆడపడుచులతో కలిసి మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు వందలమంది మాహిళలు పాల్గొన్నారు.

## అనంతారం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కౌడగాని రాధిక తిరుపతి రావు, రూ.1,01,116 విరాళం



**పర్వతగిరి అక్షిత ప్రతినిధి:** గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కౌడగాని రాధిక తిరుపతి రావు, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తౌటి శ్రీలత దేవేందర్, ఉపసర్పంచ్ రతన్ బాబు, ఆలయ చైర్మన్ భుజంగరావు, ఉపాధ్యక్షుడు చందర్ రావు, కార్యదర్శి మల్లికార్జున్, రమణాచారి, వార్డు సభ్యులు తిరుమలరావు, కుమారస్వామి, యుగంధర్, శ్రీకాంత్‌తో పాటు గ్రామపెద్దలు సాంబయ్య, రామబ్రహ్మం, తిరుపతి, బిక్షపతి, రాజు, బాలరాజు, కృష్ణంరాజు, సతీశ్, రితీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లిలో మొదటి రోజు బాల త్రిపురసుందరి దేవి అలంకారం



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో కన్యక పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం బాల త్రిపురసుందరి దేవి అలంకారశీ లో పూజలు చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జె కవిత,పి కవిత,హైమవతి,వరలక్ష్మి, సంధ్య ,జ్యోతి,పద్మ ,హేమలత, చంద్రకళ,అరుణ,సువర్ణ,కి జ్యోతి,శ్రీదేవి,విశాలి, సాయిలీల, నాగులమ్మ,రాణి,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ స్క్రీనింగ్ పరీక్ష

### పరీక్షకు 2,600 మంది విద్యార్థుల హాజరు

### ప్రతిభ చూపిన 120 మందికి 10 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ

### మరో 250 మందికి ఆన్‌లైన్‌లో శిక్షణ తరగతులు



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్క్రీనింగ్ పరీక్ష నగరంలోని మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల, మాడ్రెన్ హైస్కూల్ లలో ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 900 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ తీరును ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ అప్పయ్య, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ఎజాజుద్దీన్ పరిశీలించారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా 60 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారని మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయకర్త రవీందర్ రెడ్డి తెలిపారు. గత ఏడాది సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ సంవత్సరం పరీక్షకు విశేష సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన 120 మంది విద్యార్థులకు రెసిడెన్షియల్ స్థాయిలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందంతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 22 నుంచి 31వ తేదీ వరకు గొల్లపల్లిలోని లలితాంబికా తపోవనంలో పది రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం, పరీక్షకు అవసరమైన అంశాలపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.



స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ చూపిన మరో 250 మంది విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు గుండా మనోహర్, రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రత్యక్ష శిక్షణతో పాటు ఆన్‌లైన్ తరగతుల ద్వారా మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, వారికి సరైన శిక్షణ అందించడం ద్వారా ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌ల సాధనకు అవసరమైన ప్రోత్సాహం కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ, వారు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### వేడుకల నిర్వహణ స్థలాన్ని పరిశీలించిన మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు హనుమకొండలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం వడ్డేపల్లి బండ్, ఫాతిమా జంక్షన్‌లో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల ప్రాంగణాన్ని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.



బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన ప్రాంత సంస్కృతి వైభవానికి ప్రతీక అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమై, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవనశైలిని, ఐక్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలోనూ బతుకమ్మ పండుగ మన సాంస్కృతిక అస్తిత్వాన్ని చాటిచెప్పిందని, మన సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అందరూ కుటుంబ సమేతంగా తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటాలని దాస్యం వినయ్ భాస్కర్ కోరారు.

# నగర శివార్లలో ఆకతాయిల అల్లర్లు

**ప్రధాన రహదారులకే పరిమితమైతున్న పెట్రోలింగ్**

**ఐదు మాసాలుగాఎసిపి లేకుండా సబ్ డివిజన్**

**ఇష్టారీతిన బెల్టు షాపులు,మామూళ్ల మత్తులో తూ,తూ మంత్రంగా తనిఖీలు**




**వరంగల్, అక్షిత బ్యూరో:** నేరస్థులకు వరంగా మారిన శాంతి భద్రతల మెతక వైఖరి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ సబ్ డివిజన్‌లో రాత్రివేళ పోలీసు పెట్రోలింగ్ తీరుపై స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకప్పుడు పెట్రోలింగ్ వాహనం రోడ్డుపై కనిపిస్తేనే ప్రజల్లో భద్రతాభావం ఉండేదని, ప్రస్తుతం రాత్రి వేళల్లో ప్రధాన రహదారులపైనే కాకుండా అంతర్గత గల్లీల్లోనూ పెట్రోలింగ్ వాహనాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**గల్లి, గల్లికి ఓ బెల్టు షాపు**
**మామూళ్ల మత్తులో అధికారులు**

గల్లీలో బెల్టు షాపులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలు,ఏదైనా సంఘటన జరిగినపుడు హాల్ చల్ చేసే అధికారులు,రాత్రి రెండు గంటల సమయంలోనూ పెట్రోలింగ్ వాహనాలు ఎక్కడ కనిపిస్తున్నాయన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారులపై సైరన్ మోగిస్తూ వెళ్లడమే పెట్రోలింగ్‌నా? అంతర్గత వీధుల్లోనూ నిరంతర గస్తీ నిర్వహించాల్సిన అవసరం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొన్ని నెలలుగా తమ గల్లీల్లో పెట్రోలింగ్ వాహనాలు కనిపించడం లేదని పలువురు స్థానికులు చెబుతున్నారు.



**నిర్లక్ష్యానికి కారణాలేమిటో?**

రాత్రివేళల్లో పెట్రోలింగ్ వాహనాల కదలికలు తగ్గాయన్న ఆరోపణల నేపథ్యంలో అసలు సమస్య ఏమిటన్నది చర్చనీయాంశంగా మారింది. వాహనాల కొరత ఉందా? సిబ్బంది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారా? లేక పెట్రోలింగ్ విధులకు సంబంధించి పర్యవేక్షణ లోపించిందా? అన్న అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**సమన్వయం చేసే అధికారి లేకనే**

వరంగల్ సబ్ డివిజన్‌కు సమన్వయం చేసే అధికారి సుమారు ఐదు నెలలుగా ఏసీపీ స్థాయి అధికారి లేకపోవడం కూడా చర్చకు వస్తోంది. ఈ ఖాళీకి, పెట్రోలింగ్ పర్యవేక్షణపై వస్తున్న ఫిర్యాదులకు ఏమైనా సంబంధం ఉందా? అన్న ప్రశ్నలు కొందరు పోలీసు వర్గాల్లోనూ వినిపిస్తున్నట్లు సమాచారం. అయితే, ఏసీపీ పోస్టు ఖాళీగా ఉండటమే పెట్రోలింగ్ లోపానికి కారణమని నిర్ధారించలేం. క్షేత్రస్థాయిలో గస్తీ నిర్వహణ, సిబ్బంది విధులు, అధికారుల పర్యవేక్షణపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది.

**ఉన్నతాధికారులు స్పందించేనా?**

నేరాల నియంత్రణలో రాత్రివేళ పెట్రోలింగ్ కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా అంతర్గత వీధులు, నిర్మానుష్య ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల వద్ద నిర్ణీత సమయాల్లో గస్తీ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించవచ్చు. వరంగల్ సబ్ డివిజన్‌లో పెట్రోలింగ్ వాహనాల కదలికలు, రాత్రి గస్తీ విధులు, ఏసీపీ పోస్టు భర్తీ అంశాలపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి వాస్తవ పరిస్థితులను సమీక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో ముఖ్యం

**యువత రన్నింగ్, మారథాన్‌లపై దృష్టి సారించాలి**

**మందమర్రి ఎస్ఐ గోపతి నరేష్**



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో వ్యాయామం, రన్నింగ్, వాకింగ్‌ను అలవాటు చేసుకోవాలని మందమర్రి పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏసీసీ క్వారీలో జీటీఆర్ ఫౌండేషన్, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫారెస్ట్ ట్రైల్ రన్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి రన్నర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పరుగులు తీశారు.అనంతరం ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనం కోసం వ్యాయామానికి ప్రాధాన్య మివ్వాలని సూచించారు. ముఖ్యంగా యువత రన్నింగ్, మారథాన్‌లలో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు.

**ప్రకృతిలో పరుగు ఆహ్లాదకరం**

ప్రకృతి ఒడిలో పరుగెత్తడం ఎంతో ఆహ్లాదకరమైన అనుభూతినిస్తుందని మందమర్రి రన్నర్స్ అసోసియేషన్ సభ్యుడు గుడికందుల రమేష్ అన్నారు. ఫారెస్ట్ ట్రైల్ రన్‌లో మందమర్రి రన్నర్స్ తరఫున పది మంది పాల్గొన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే మారథాన్‌లలోనూ సభ్యులకు మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు ముదారపు అనిల్, రామంచ తిరుపతి, మ్యాజిక్ సాయి, శ్రీరాముల వెంకటేష్, డాక్టర్ రవి, గోపికృష్ణ, జక్కుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాత గుడిబండ శ్మశాన వాటికకు సీసీ రోడ్డు

**రూ.2 లక్షలతో 15వ ఆర్థిక సంఘ నిధులతో పనుల ప్రారంభం**



**కోదాడ రూరల్//గుడిబండ//, అక్టోబర్ 11 (అక్షిత న్యూస్):** కోదాడ మండలం గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గుడిబండ శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ మందుల నాగయ్య శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ. 2 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అవసరమైన పనులను దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, గ్రామ పెద్దలు ఇర్లా నరసింహారెడ్డి, కుక్కడపు సైదులు, వార్డు సభ్యులు సక్రు, దారా అఖిల, ఎరమళ్ల రోజా, చుక్క సుహాసిని, కుక్కడపు ఖాజా, పులి అనిత, ఎరగాని నాగశేషు గౌడ్, రాజుల లింగయ్య, ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, దారా ప్రేమ్ కుమార్, కాలితిరిపి పవన్, కాంట్రాక్టర్ నరేష్, కామాటి సూరయ్య, బాలేబైన తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల దుమ్ముపై అంబటిపల్లి రైతుల ఆగ్రహం

**రోడ్డుపై లారీలను అడ్డగించిన రైతులు, గ్రామస్తులు**

**అక్షిత, మంథని ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామంలో పంకెన ఇసుక క్వారీ లారీల వల్ల ఎదురవుతున్న దుమ్ము సమస్యపై స్థానిక రైతులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు గ్రామ సమీపంలో ఇసుక లారీలను అడ్డగించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... నిరంతరం నడుస్తున్న ఇసుక లారీల కారణంగా రోడ్లపై భారీగా దుమ్ము రేగుతోంది. ఈ దుమ్ము వల్ల రోడ్డు పక్కన ఉన్న పంట పొలాలు దెబ్బతినడమే కాకుండా, శ్వాసకోశ సమస్యలతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వం కేవలం ఆదాయంపైనే దృష్టి పెడుతోందని, తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.




**రైతుల ప్రధాన డిమాండ్లు**

లారీల రాకపోకల వల్ల రేగుతున్న దుమ్మును అరికట్టేందుకు కాంట్రాక్టర్ల చేత రోజుకు కనీసం ఐదుసార్లు (ప్రతి రెండు గంటలకు ఒకసారి) రోడ్లపై నీళ్లు చల్లించాలి.

జనావాసాలు, విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లో లారీల వేగాన్ని నియంత్రించాలి.

రహదారికి ఇరువైపులా ఇష్టారాజ్యంగా లారీలను పార్కింగ్ చేసి రాకపోకలకు అంతరాయం కలిగించకూడదు.

మైనింగ్, రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి, ఇసుక లారీల దుమ్ము సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గ్రామ రైతులు హెచ్చరించారు.

## గొర్రెల మార్కెట్ యార్డ్ సంతను ప్రారంభించిన చైర్పర్సన్



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గొర్రెల మార్కెట్ యార్డ్ సంతను ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో 50 లక్షలు నిధులతో నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ సంతను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గొర్రెల సంత నిర్వహణకు సరైనటువంటి వసతులు లేక ఇబ్బంది పడుతున్నటువంటి తరుణంలో వలిగొండ రోడ్డు శివాలయం పక్కన నూతన వసతులతో 50 లక్షల రూపాయలతో సంతను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. గొర్రెల మేకల మార్కెట్ యార్డ్ ను గొర్రెల మేకల పెంపకం దారులు వినియోగించుకోవాలని వారు కోరారు.చౌటుప్పల్ లో గతంలో నడుస్తున్నటువంటి సంత అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి తరుణంలో ప్రస్తుతం నూతనంగా నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ ను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ ఈదుల మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో గొర్రెలు మేకలు క్రయ విక్రయాలు చేయడం కోసం వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి తరుణంలో ఈ యొక్క మార్కెట్ యార్డ్ ఎంతో ఉపయోగకరమని వారన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ పాక చిరంజీవి,ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సహకార యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జీఎంపీస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు, మండల కార్యదర్శి కొండే శ్రీశైలం,మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య, గొర్రెలు మేకల పెంపందర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారీ వెంకటేశం, నాయకులు గజ్జి పాండు, జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, బద్దుల వెంకటేశం, గడగోటి జంగయ్య,జెనిగల శ్రీశైలం ,గోపనబోయిన జంగయ్య, ఈదుదుల హరి ప్రసాద్,ఎర్రగోని ఐలయ, అరిగే కిష్టయ్య,బాలమ్ శంకరయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్,ఎర్ర సాని విజయ్ కుమార్,నల్ల పర్వతాలు యాదవ్, గంగన్న బోయిన వెంకటేష్ యాదవ్,చినుకుని యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ఎట్ 289 వారాలు

### అలుపెరగని అన్నదానానికి జన నీరాజనం



**అదిలాబాద్/ ఇచ్చోడ అక్షిత న్యూస్ :** కొరోనా కష్ట కాలం నుండి నిరుపేదల ఆకలి తీర్చడం కోసం యువ న్యాయవాది సంగెం సుధీర్ కుమార్ ఉచిత అన్న దానం ప్రారంభించాడు. ప్రతి ఆదివారం జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్నాడు. నిరంతర ఉచిత అన్నదాన సేవ ఆదివారం తో 289 వారాలకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దివ్యాగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి మహేందర్ రెడ్డి పాల్గొని, పేదలకు అన్నదానం చేసారు. ప్రతి ఆదివారం పేదల కోసం ఉచితంగా అన్నదాన కార్యక్రమ నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సంగెం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్. సుధీర్ కుమా ర్ సంగెం, విశ్రాంత ఉపాధ్యాయులు అంబయ్య, రాజ య్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంతో పనిలేదు.. మంచి మనసుంటే చాలు...!

### కొండారెడ్డిపల్లిలో ఘనంగా బతుకమ్మ చీరల పంపిణీ

### మూడేళ్లుగా సొంత నిధులతో ఆడపడుచులకు చీరల పంపిణీ..

### బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ ఎంపీపీ,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించేవారని,ప్రభుత్వం మారినప్పటికీ ఆ సంప్రదాయం కొనసాగాలనే ఉద్దేశంతో ప్రేమ్ కుమార్ గౌడ్ గత మూడేళ్లుగా తన సొంత నిధులతో గ్రామంలోని ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,, కొండారెడ్డిపల్లి గ్రామంలోని మహిళలందరినీ తన తోటి ఆడపడుచులుగా భావించి, సోదరభావంతో ప్రతి సంవత్సరం చీరలు పంపిణీ చేస్తున్నానని తెలిపారు.మహిళలందరూ చీరలను స్వీకరించి తనను ఆశీర్వదించాలని కోరారు. గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా,మహిళల పట్ల తనకున్న ఆప్యాయతతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నానని పేర్కొన్నారు.రానున్న సంవత్సరాల్లోనూ ఇదే విధంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

చీరలను అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. మహిళల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పోలవరం వరం కాదు తెలంగాణకు శాపం

### ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి




**ఖమ్మం /అక్షిత బ్యూరో :** పోలవరం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు మునిగాయని లక్ష మంది ఆదివాసులు నిర్వాసితులయ్యారని ప్రముఖ జర్నలిస్ట్ పాశం యాదగిరి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) జిల్లా ఆవిర్భావ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిజాం నవాబు రాముడికి గుడి కడితే జైశ్రీరామ్ అనేవాళ్లు రామున్ని ముంచుతున్నారని ఇది ఎంత మాత్రం సహించరానిదని తంగేడు పూలతో చెరువు శుద్ధి అవుతుందని మన ఆడబిడ్డలు ఎన్నో ఏళ్ల క్రితం కనిపెట్టారని అందుకే బతుకమ్మ పండుగ లో తంగేడు పూలతో బతుకమ్మను పేర్చి చెరువులో నిమజ్జనం చేస్తారని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను పూజించటం తెలంగాణ ప్రత్యేకత అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు కూడా అమలు కాని పరిస్థితి దేశంలో ఏర్పడిందని పారిశ్రామికీకరణ పేరుతో ఫార్మసీ కంపెనీలను నెలకొల్పడం వల్ల అడవులు కనుమరుగై చెంచులహో జాతి అంతరించిపోతుందని ఆయన అన్నారు. టాస్క్ ఎప్పటికప్పుడు సమాజాన్ని తట్టి లేపాల్సిన బాధ్యత ఉందని నిజాలను నిర్భయంగా ప్రకటిస్తూ చైతన్య పరచాలని ఆయన సూచించారు. టాస్క్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌హపేరుతో ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఫామ్ 7 తో ఎవరి ఓటు అయినా తొలగించవచ్చని నిష్పక్షపాతంగా నడవవలసిన ఎలక్షన్ కమిషన్ కీలుబొమ్మగా మారకూడదని ఆయన అన్నారు.ఈ సమావేశానికి టాస్క్ రాష్ట్ర కో కన్వీనర్ ములక సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పులి రాజు డాక్టర్ ఆంజనేయులు షేక్ నజీమా బుక్కా సత్యనారాయణహొసంగమేశ్వర రావు దశరథ రామ్ ఎన్ఎస్ దశరథ రామ్ రఘు విశ్వ మేకల సుగుణ రావు కట్టుకోజ్వాల రమేష్ రేలా శ్రీనివాస్ కళాకారులు పాగి వెంకన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్ హెల్ప్ డెస్క్ కేంద్రం ప్రారంభం




**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐజజ) కార్యాలయంలో మీాజ ఎన్‌రోల్‌మెంట్ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్ , సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపిస్తూ, వారి హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువల బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకుని, తమ పేర్ల నమోదు కోసం ఈ హెల్ప్ డెస్క్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. పట్టభద్రులందరూ ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సత్తూరు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితారెడ్డి,కార్పొరేటర్లు ఎంపీ ప్రవీణ్ కుమార్, మెగ్యా నాయక్, సీజే పూజిత, గులాం జహీర్, సువర్ణ కిషన్, అనుపాటి అంజనేయులు, సద్దుల శేఖర్ తదితరులతో పాటు డిసిసి కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.